
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



సంపుటి : 1 సంచిక : 234 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 25 జూలై 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 234 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 25 july 2024 PAGES : 8 PRICE : 3/-



# తెలంగాణ ప్రగతిపై తీవ్ర ప్రభావం

## కేంద్ర బడ్జెట్‌పై తీర్మానానికి శాసన సభ ఆమోదం...

రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానం ఇదే!.. కేంద్ర బడ్జెట్‌లో సవరణలు చేయాలని తీర్మానం

తీర్మానంపై అభిప్రాయం తెలిపిన పార్టీలు.. తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు... బీజేపీ వాకౌట్

తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపింది

గత పదేళ్లుగా విభజన చట్టాలను అమలు చేయడం లేదు

హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి శాసన సభ బుధవారం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కేంద్ర బడ్జెట్‌లో సవరణలు చేయాలని ఈ తీర్మానంలో డిమాండ్ చేశారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని పేర్కొన్నారు. గత పదేళ్లుగా విభజన చట్టాలను అమలు చేయడం లేదన్నారు. తీర్మానంపై అన్ని పార్టీల నేతలు తమ అభిప్రాయం తెలిపారు. ఈ అంశంపై చర్చను నిరసిస్తూ బీజేపీ సభ్యులు అంతకుముందే శాసన సభ నుంచి వాకౌట్ చేశారు. తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. తెలంగాణకు బడ్జెట్‌లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరణ చేస్తున్నామన్నారు. దీనిని పరిగణనలోకి తీసుకొని కేంద్రం సవరించిన బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం చేయాలన్నారు. తెలంగాణకు - మిగతా3లో



## రైతులు, ప్రభుత్వం మధ్య విశ్వాస లోపం

- ఇద్దరి మధ్య 'తటస్థ అంపైర్లు' ఉండాలి
- రైతు సమస్యల పరిష్కారానికి కమిటీ
- సర్వోన్నత న్యాయస్థానం ప్రతిపాదన
- శంభు సరిహద్దు వద్ద యథాతథ స్థితి
- పంజాబ్, హర్యానా ప్రభుత్వాలకు ఆదేశం

# నీలా నేను బానిసను కాదు

- బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- తాను ఎంపీ పదవిలో ఉండాలనేది సికింద్రాబాద్ ప్రజల నిర్ణయం
- తాను పదవిలో ఉండాలా లేదా అనేది తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారు
- వ్యక్తుల కోసం తాను రాజకీయం చేయడం లేదు
- పార్టీకి, పార్టీ సిద్ధాంతానికి మాత్రమే తాను బానిసను
- రేవంత్‌లా తాను సోనియాగాంధీ బానిసను కాదు



హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై రేవంత్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తాను ఎంపీ పదవిలో ఉండాలనేది సికింద్రాబాద్ ప్రజల నిర్ణయమని.. తాను పదవిలో ఉండాలా లేదా అనేది తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారన్నారు. రేవంత్ రెడ్డి తనకు పదవి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తన చివరి శ్వాస వరకు కమలం జెండా పట్టుకుంటానని.. బీజేపీలోనే ఉంటానని స్పష్టం చేశారు. తాను ఎవరికీ - మిగతా3లో



## అసెంబ్లీ సమావేశాలు మరో రెండు రోజులు పొడగింపు

బీఆర్ఎస్ పార్టీ తీవ్రమైన ఒత్తిడితో మరో రెండు రోజుల పాటు సభను నిర్వహించాలని నిర్ణయానికి వచ్చినట్లుగా సమాచారం

హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను మరో రెండు రోజులు పొడగించాలని నిర్ణయించారు. బీఏసీ సమావేశంలో ఈనెల 31 వరకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినా ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ తీవ్రమైన ఒత్తిడితో మరో రెండు రోజుల పాటు సభను నిర్వహించాలని నిర్ణయానికి వచ్చినట్లుగా సమాచారం. ఆగస్టు 1, 2 తేదీల్లో కూడా సభను నిర్వహించాలని నిర్ణయించారు. రైతు భరోసా, రుణమాఫీ, స్కిల్ యూనివర్సిటీ, ఎడ్యుకేషన్ కమిషన్, వ్యవసాయ కమిషన్ తదితర వాటికి సభ ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సభను మరో రెండు రోజులు పొడిగించినట్లుగా తెలిసింది. అసెంబ్లీతో పాటుగా శాసనమండలి కూడా ఆ రెండు రోజుల పాటు కొనసాగనున్నట్లు సమాచారం.

## జమ్మికుంట అర్ టి బిర్యాని పాయింట్‌లో

# ఫుడ్ ఇన్ స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు

షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జూలై 24






కరీంనగర్ జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత జమ్మికుంట పట్టణంలోనీ ఆర్ టి బిర్యానీ పాయింట్ లో తనిఖీలు నిర్వహించారు . సదరు బిర్యాని హెూటల్ పై ఫిర్యాదు రాగా జమ్మికుంట కు వచ్చి శాంపిల్స్ ను సేకరించినట్లు ఫుడ్ ఇన్ స్పెక్టర్ వెల్లడించారు. ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు శాంపిల్స్ ను టెస్టింగ్ కోసం హైదరాబాద్ ల్యాబ్ కు పంపించనున్నట్టు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఫలితాలు 25 రోజుల్లో వస్తాయని పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలోకి ఫుడ్ ఇన్ స్పెక్టర్ వచ్చిన విషయం తెలుసుకొని పట్టణంలోని పలు బిర్యానీ హెూటళ్ల ను యజమానులు మూసివేశారు. స్థానికంగా హెూటల్ యజమానులను సమాచారం అందించి మున్సిపల్ అధికారులతో మిర్చి బండిలు బజ్జీల బండిలు యాజమాన్యంతో నాణ్యత శుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత వెల్లడించారు.

## ఇది పొలమా కాదు అధ్వాన్నంగా

# కోరుట్ల రెండవ వార్డు రోడ్డు దుస్థితి

షణ్ముఖ వెలుగు కోరుట్ల డివిజన్ ప్రతినిధి జులై 24





కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రెండో వార్డు రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే అటు పక్క ఇల్లు ఉన్నవాళ్లు వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది. పట్టణంలోని హాజీ పూర్ వార్డు లోని చదువుకునే విద్యార్థులు హాజీ పూర్ లో ఉన్న గ్రీన్ వుడ్ ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే విధ్యార్థులు ఈ రోడ్డు దాటేసి వెళ్లాలి. కానీ వర్షాకాలం వచ్చిందంటే ఆ రోడ్డు మీద నడిచే ప్రజల వాహనాలు స్కూల్ విద్యార్థుల వాహనాలు ఈ రోడ్డు మీది నుంచి వెళ్లడం చాలా ఇబ్బందికరంగా ఉందని స్థానిక ప్రజలు స్కూల్ విద్యార్థులు అంటున్నారు.బుధవారం రోజున గ్రీన్ ఉడ్ స్కూల్ నుండి సాయంత్రం తన పిల్లలను స్కూల్ నుండి ఇంటికి తీసుకు వెళ్లే మధ్యలో ఈ రోడ్డు మీద నుండి వెళ్లేటప్పుడు మట్టిలోనే కారు ఇరుక్కుపోయింది. అక్కడ ఉన్న యువకులు మొహమ్మద్ ఆయూబ్ మహమ్మద్ తైసీర్ మహమ్మద్ ఇఫ్ మహమ్మద్ నదీమ్ దానిని గమనించి కారును మట్టిలో నుండి బయటకు తీశారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు అధికారులు స్పందించి సిసి రోడ్లు వేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులు, ప్రభుత్వం మధ్య విశ్వాస లోపం

**న్యూఢిల్లీ :** రైతుల ఆందోళనలపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న రైతులకు, ప్రభుత్వాలకు మధ్య విశ్వాసం లోపించినట్టు కనిపిస్తున్నదని అభిప్రాయపడింది. రైతుల సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని పంజాబ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలకు కోర్టు సూచించింది. ప్రభుత్వం, రైతుల మధ్య విశ్వాసాన్ని కలిగించేందుకు 'తటస్థ అంపైర్లు' ఉండాల్సిన అవసరం ఉన్నదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం పేర్కొన్నది. కమిటీలో సభ్యుల పేర్లను సూచించాలని రెండు ప్రభుత్వాలకు సూచించింది. హర్యానాలోని శంభు సరిహద్దు వద్ద అడ్డుకట్టల్ని తొలగించాలన్న పంజాబ్-హర్యానా హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. డిమాండ్ల సాధన కోసం రైతులు ఈ ఏడాది ఫిబ్రవరిలో చేపట్టిన 'చలో ఢిల్లీ' మార్చ్‌ను అడ్డుకొనేందుకు ప్రభుత్వం శంభు సరిహద్దు హైవేను దిగ్బంధించింది. బారికేడ్లు, ఇతర అడ్డంకులను ఏర్పాటు చేసి అడ్డుకోవడంతో రైతులు అక్కడే ఆందోళనకు దిగారు.



**విశ్వాసం కలిగించే చర్యలు తీసుకోవాలి**

విచారణ సందర్భంగా ప్రభుత్వానికి సుప్రీంకోర్టు పలు ప్రశ్నలు సంధించింది. ఆందోళన చేస్తున్న రైతులతో చర్చించేందుకు ఏమైనా చొరవ తీసుకొన్నారా? అని ప్రశ్నించింది. 'మీ మంత్రులు స్థానిక సమస్యలు తెలియకుండా రైతుల వద్దకు వెళ్లి ఉండొచ్చు. అక్కడే రైతులకు, ప్రభుత్వానికి విశ్వాసం లోపం కనిపిస్తున్నది. కొంత మంది తటస్థ అంపైర్లు ఎందుకు ఉండకూడదు? ఇద్దరి మధ్య విశ్వాసాన్ని కలుగజేసేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది' అని ధర్మాసనం అభిప్రాయపడింది. పిటిషన్‌పై విచారణను వచ్చే వారానికి వాయిదా వేసిన న్యాయస్థానం.. శంభు సరిహద్దు వద్ద యథాతథ స్థితిని కొనసాగించాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా బారికేడ్ల తొలగింపుపై ఒక ప్రణాళికను ప్రతిపాదించాలని సూచించింది.

**ముందు రైతుల వద్దకు వెళ్లాలి**

రైతులను ఢిల్లీలోకి అనుమతిస్తే, శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉన్నదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ ' మీరు(ప్రభుత్వం) కొంత ప్రయత్నం చేయాలి. అన్నిటి కంటే ముందు మీరు రైతుల వద్దకు వెళ్లాలి. లేకుంటే వారు(రైతులు) ఎందుకు ఢిల్లీ రావాలని అనుకొంటారు?' అని పేర్కొన్నది. రైతులను తమ ట్రాక్టర్లు, ఇతర వాహనాలను సాయుధ ట్యాంకులుగా మార్చారని మెహతా పేర్కొనగా.. 'మీరు చేస్తున్న వాదనలు కూడా విశ్వాస లోపాన్ని చూపిస్తున్నాయి' అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

**హామీల అమలులో కేంద్రం విఫలం**

హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వ విఫలమైందని రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్ల సాధన కోసం ఢిల్లీకి మార్చ్‌ను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పంజాబ్, హర్యానా, యూపీ పలు ఇతర రాష్ట్రాలకు చెందిన నేతలు బుధవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని పార్లమెంట్ కాంప్లెక్స్‌లో కలిసారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలపై చర్చించారు. ఎంఎస్పీకి చట్టబద్ధతను సాధించేందుకు ప్రభుత్వంపై విపక్ష ఇండియా కూటమి ఒత్తిడి తీసుకొస్తుందని రాహుల్ పేర్కొన్నారు. పంటలకు కనీస మద్దతు ధర దక్కడం రైతుల హక్కు అని, ఆ హక్కు వారికి దక్కేలా కృషి చేస్తామని అన్నారు.

# విధుల నుంచి మళ్లీ ప్రభుత్వ ఉద్యోగులు తొలగింపు

**శ్రీనగర్ :** జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ భద్రతకు సంబంధించి తీవ్ర ఆరోపణల నేపథ్యంలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది. ఈ మేరకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 311(2) (సి) కింద ఈ తొలగింపు వెంటనే అమల్లోకి వస్తుందని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇక వీరిపై ఎటువంటి విచారణ జరపకుండానే.. వారిని విధుల నుంచి తొలగించారు. దీంతో గత నాలుగేళ్లుగా ఉద్యోగులను తొలగించిన వారి సంఖ్య 64కు చేరింది. అయితే తాజాగా విధుల నుంచి తొలగించిన ఉద్యోగుల్లో ఇద్దరు పోలీసులుండడం గమనార్హం. విధుల నుంచి తొలగించిన ఉద్యోగులకు.. నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయని కారణంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఆ క్రమంలోనే సదరు ఉద్యోగులను విధుల నుంచి తప్పించినట్లు తెలుస్తుంది. అయితే దేశ భద్రతకు ప్రభుత్వ ఉద్యోగులు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తితే.. వారిని తొలగించాలని ప్రభుత్వానికి ఆదేశించే అధికారం రాష్ట్రపతి లేదా గవర్నర్‌కు ఉంటుంది. ఈ నేపథ్యంలో నలుగురు ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం శ్రీనగర్‌లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిస్థితి మరికొద్ది నెలల్లో సాధారణ స్థితికి చేరుకుంటుందన్నారు. ఇటీవల కాలంలో జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద చర్యలు ఊపందుకున్నాయి. ఆ క్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. మరోవైపు జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి మరికొద్ది రోజుల్లో ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆ రాష్ట్రంలో ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలి సారి జరుగుతున్న ఎన్నికలు ఇవి. దీంతో ఈ ఎన్నికలపై అన్ని జాతీయ పార్టీలు దృష్టి కేంద్రీకరించాయి.



## బీజేపీ నేతలకు దూరంగా ఉండాలి.. సొంతపార్టీ నాయకులకు అఖిలేష్ వార్నింగ్..!

బీజేపీ నేతలకు దూరంగా ఉండాలని సమాజ్ వాదీ పార్టీ నాయకులను అఖిలేష్ యాదవ్ హెచ్చరించారు. బీజేపీ నేతలను సమాజ్‌వాదీ పార్టీలోకి తీసుకోవడాన్ని సమర్థించే ఎవరినైనా ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారట. బీజేపీలో అయోమయం నెలకొందని.. నాయకులంతా సేఫ్ జోన్ చూసుకుంటున్నారని.. అలాంటి వారిని చేర్చుకోవద్దని అఖిలేష్ స్పష్టం చేశారట. లోక్ సభ ఎన్నికల ఫలితాలను అసెంబ్లీ ఎన్నికల్లో పునరావృతం చేయడంపైనే ఎస్పీ అధినేత ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీలో ఉన్న అఖిలేష్ యాదవ్‌ను తాజాగా పశ్చిమ యూపీకి చెందిన ఓ నేత కలిశారు. గతంలో అఖిలేష్ ప్రభుత్వంలో ఆయన మంత్రిగా కూడా పనిచేశారు. అఖిలేష్‌ను కలిసేందుకు తనతో పాటు బీజేపీ నేతను కూడా తీసుకెళ్లారు. బీజేపీ నేతకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్‌పై హామీ ఇవ్వాలని ఆయన అఖిలేష్‌ను కోరారు. కానీ ఎస్పీ అధినేత స్పందన మరోలా ఉంది. టికెట్‌పై హామీ కాదు కదా.. బీజేపీ నాయకుడిని కలవడానికి ఆసక్తి చూపించలేదు. దీంతో ఢిల్లీలోని అఖిలేష్ నివాసం బయట బీజేపీ నేతలు కారులోనే ఉండిపోయారు. మరోసారి ఇలాంటి పని చేయవద్దని సమాజ్‌వాదీ పార్టీ నాయకుడికి అఖిలేష్ సూచించారట.

**లోక్‌సభ ఫలితాల తర్వాత..**

లోక్‌సభ ఎన్నికల ఫలితాల నుంచి సమాజ్‌వాదీ పార్టీలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. బీజేపీలో మాత్రం కొంత గందరగోళం నెలకొంది. సీనియర్ నాయకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఈక్రమంలో కొందరు బీజేపీ నాయకులు సమాజ్‌వాదీ పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. టికెట్ హామీ ఇస్తే సైకిల్ ఎక్కేస్తామంటూ ముందుకొస్తున్నారు. కానీ ఎస్పీ అధినేత మాత్రం బీజేపీ నేతలను చేర్చుకోవడానికి ఇంట్రెస్ట్‌గా లేనట్లు తెలుస్తోంది.

# బడ్జెట్‌పై 'వివక్ష' ముద్ర దారుణం



**న్యూఢిల్లీ:** కేంద్ర బడ్జెట్ విపక్షాపూరితంగా ఉందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. విపక్షాలు 'దారుణమైన ఆరోపణలు' చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. తమ రాష్ట్రాలకు నిధులు, పథకాలు మంజూరు చేయలేదంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష పార్టీలు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. దేశంలోని రాష్ట్రాల పట్ల బడ్జెట్‌లో వివక్ష చూపారంటూ కాంగ్రెస్ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన ఆరోపణలపై నిర్మలా సీతారామన్ రాజ్యసభలో బుధవారం నాడు మాట్లాడుతూ, విపక్షాలు మరీ ముఖ్యంగా మల్లికార్జున్ ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. "చాలా రాష్ట్రాల పేర్లు మంత్రి ప్రస్తావించ లేదని, కేవలం రెండు రాష్ట్రాల పేర్లే ప్రస్తావించానని ఖర్గే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలాకాలం ఈ దేశాన్ని పాలించింది. చాలా బడ్జెట్‌లు కూడా ప్రవేశపెట్టింది. ప్రతి బడ్జెట్‌లోనూ దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించే అవకాశం రాదనే విషయం ఆ పార్టీకి బాగా తెలుసు" అని నిర్మలా సీతారామన్ వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ సమర్పించగా, ఈ ఏడాది మొత్తానికి మంగళవారం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని, బడ్జెట్ ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు ప్రస్తావించ లేదని సీతారామన్ చెప్పారు. మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం వర్ధన్‌లో ఒక నౌకాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ మంగళవారంనాటి బడ్జెట్‌లో మహారాష్ట్ర ప్రస్తావించలేదని అన్నారు. దాని అర్థం మహారాష్ట్రను నిర్లక్ష్యం చేసినట్టా? అని ప్రశ్నించారు. తన ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు, మేజర్ ప్రాజెక్టుల పేర్లు ప్రస్తావనకు రానంత మాత్రాన భారత ప్రభుత్వ స్కీమ్‌లు, పథకాలు వాటికి వర్తించవని అర్థమా? వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, ఏఐబీ వంటి సంస్థల నుంచి పొందిన ఎయిడెడ్ అసిస్టెన్స్ ఆ రాష్ట్రాలకు వెళ్లవని అర్థమా? అని ప్రశ్నించారు.

**కాంగ్రెస్‌కు సవాల్...**

బడ్జెట్ ప్రసంగంలో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు చోటుచేసుకోవడమనే అశంపై కాంగ్రెస్ పార్టీకి నిర్మలా సీతారామన్ సవాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించిన సందర్భం ఒక్కటైనా ఉందా? అని మంత్రి ప్రశ్నించారు.

**విపక్షాల నిరసన**

నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పలు రాష్ట్రాల పట్ల వివక్ష చూపించారంటూ "ఇండియా" కూటమి ఎంపీలు పార్లమెంటు ఆవరణలో బుధవారంనాడు నిరసనకు దిగారు. కుర్చీని కాపాడుకునే బడ్జెట్, విపక్షాపూరిత బడ్జెట్ అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. విపక్ష నేతలు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీఎంపీ ఎంపీ డోలాసేన్ తదితరులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

## ఇలాగే చేస్తే మీరు ఒంటరి అవుతారు.. మోదీపై స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు



**చెన్నై:** కేంద్ర బడ్జెట్-2024లో ఎన్డీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల వివక్ష చూపించారంటూ విపక్షాల విమర్శల నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై బుధవారంనాడు ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజకీయ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా ప్రభుత్వాన్ని నడిపితే ఒంటరిగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఎన్నికలు అయిపోయినందున ఇక దేశం గురించి ఆలోచించాలని హితవు పలికారు. "లోక్‌సభ ఎన్నికల్లో మిమ్మల్ని ఓడించిన వారిపై ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నారు. ఎన్నికలు అయిపోయాయి. ఇప్పుడు మనం దేశం గురించి ఆలోచించాలి. మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేవలం మీ ప్రభుత్వాన్ని కాపాడుతుందే కానీ దేశాన్ని కాదు. ప్రభుత్వాన్ని నిష్పక్షపాతంగా నడిపించండి. మిమ్మల్ని ఓడించిన వారిపై ప్రతీకారానికి వెళ్లొద్దు. మీ రాజకీయ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా ప్రభుత్వాన్ని నడిపించాలనుకుంటే ఒంటరిగా మిగిలిపోతారు" అని స్టాలిన్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

**స్టాలిన్ నుంచి నేర్చుకోవాలి: మారన్**

కాగా, తమ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ బాటలో ప్రధానమంత్రి నడవాలని, మంచి సలహాలు ఎవరు ఇచ్చినా ఆయన పాటించాల్సిన సమయం వచ్చిందని డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అన్నారు. స్టాలిన్ తమిళనాడు ముఖ్యమంత్రి అయిన తర్వాత తనకు ఓటు వేసిన వారికోసమే కాకుండా ఓటు వేయని వారి కోసం పనిచేస్తానని, అది తన విద్యుక్త ధర్మమని ప్రకటించారని తెలిపారు. ఇందుకు భిన్నంగా ప్రధాని తనకు ఓటు వేయని దూరంగా పెట్టి, తమకు మద్దతిస్తున్న పార్టీల కోసమే పనిచేస్తున్నారని మారన్ ఆరోపించారు.

## కుప్వారా ఎన్‌కౌంటర్‌లో జవాను మృతి, ఉగ్రవాది హతం



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. జవాన్ నాయక్ దిల్వార్ ఖాన్ ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. ఒక ఉగ్రవాదానికి భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రవాదుల కదలికలపై అందిన సమాచారం మేరకు కుప్వారాలోని లోలబ్ ప్రాంతంలో గత కొద్దిరోజులుగా ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారంనాడు టెర్రరిస్టుల కదలికలపై సమాచారం అందడంతో బలగాలు గాలింపు ముమ్మరం చేయడంతో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట సమాచారం మేరకు కౌతువ్ ప్రాంతంలో భారత ఆర్మీ, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా గాలింపు జరుపుతుండగా మంగళవారం రాత్రి ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని శ్రీనగర్‌కు చెందిన చినార్ కాప్స్ తెలిపారు. టెర్రరిస్టులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో బలగాలు తిప్పికొట్టాయని, ఈ కాల్పుల్లో ఒక జవాను గాయపడ్డాడని, ఆసుపత్రికి తరలిస్తుండగా కన్నుమూశాడని చెప్పారు. ఒక ఉగ్రవాదిని కూడా బలగాలు మట్టుబట్టినట్టు అధికారులు తెలిపారు. ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. కాగా, ఈ ఏడాది జనవరి నుంచి జులై 15వ తేదీ వరకు జమ్మూకశ్మీర్‌లోని వివిధ ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లలో 10 మంది భద్రతా సిబ్బంది, 14 మంది పౌరులు మరణించారని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారంనాడు రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లో శాంతి శకం ఆరంభమైందని, రాష్ట్రం పురోగమన దశలో ఉందని చెప్పారు.

## ఐఎన్ఎస్ బ్రహ్మపుత్ర ప్రమాదం.. నావికుడు సితేందర్ మృతదేహం లభ్యం..!



భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ బ్రహ్మపుత్ర బోల్తాపడిన ఘటనలో గల్లంతైన యువ నావికుడు సితేందర్ మృతదేహం లభ్యమైంది. ఆదివారం ముంబైలోని నావల్ డాక్‌యార్డ్‌లో ఐఎన్ఎస్ బ్రహ్మ పుత్ర అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఒకవైపునకు ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో భారత నౌకా దళానికి చెందిన ఓ నావికుడు గల్లంతయ్యాడు. మూడు రోజుల నుంచి ముమ్మర గాలింపులు నిర్వహించిన తర్వాత ఇవాళ ఆ నావికుడి మృతదేహం లభ్యమైంది. ఐఎన్ఎస్ బ్రహ్మపుత్ర ప్రమాదానికి గురైన వెంటనే నేవీకి చెందిన అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తినష్టం వాటిల్లింది. మంగళవారం నేవీ చీఫ్ అడ్మిరల్ త్రిపాఠి ఘటన ప్రాంతాన్ని సందర్శించారు. గల్లంతైన నావికుడు సితేందర్ ఆచూకీ గుర్తించాలని, వీలైనంత త్వరగా నౌకను పునఃప్రారంభించాలని అధికారులకు సూచించారు. సితేంద్ర మరణవార్త తెలిసిన వెంటనే నేవీ చీఫ్ త్రిపాఠి తీవ్ర సంతాపం ప్రకటించారు. సితేందర్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ బాధాకరమైన సమయంలో భారత నౌకాదళం ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు.

## ఆర్థిక వ్యవస్థకు అతిపెద్ద సవాల్ నిరుద్యోగం

రాజ్యసభలో బుధవారం కేంద్ర బడ్జెట్ 2024-25పై చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పీ చిదంబరం కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న నాలుగు ప్రధాన సవాళ్లను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. నిరుద్యోగం దేశ ఆర్థిక వ్యవస్థకు పెను సవాల్ విసురుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎంఐఈ గణాంకాల ప్రకారం ఈ ఏడాది జూన్‌లో నిరుద్యోగిత రేటు 9.2 శాతంగా ఉందని అన్నారు. తగినంతగా ఉపాధి అవకాశాలను సృష్టించడం ఆర్థిక వ్యవస్థ ముందున్న సవాల్ అని చెప్పారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం ఆశించిన మేర ఉద్యోగాలను కల్పించడం లేదని వెల్లడవుతోందని అన్నారు. ఉపాధి ఆధారిత ప్రోత్సహకాల పథకం ప్రభావం చూపడం లేదని చెప్పారు. ఇది మంచి ఆలోచనే అయినా ఈ పథకం కింద ఆశించినట్టు 2.9 లక్షల మందికి ఉద్యోగాలను అందుబాటులోకి తీసుకురాలేకపోయిందని పేర్కొన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో 4.67 కోట్ల ఉద్యోగాలు లభించాయన్న ఆర్‌బీఐ నివేదికపైనా చిదంబరం ప్రశ్నలు గుప్పించారు. యూపీలో 60000 పోలీస్ ఉద్యోగాలకు 50 లక్షలు పైగా దరఖాస్తులు వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ దేశంలో ఉపాధి సంక్షోభం లేదని ఆర్‌బీఐ ఏ ప్రాతిపదికన అంచనా వేసిందో చెప్పాలని ఆయన సవాల్ విసిరారు.

# బీఆర్ఎస్ హయంలో ఆర్టీసీని నిర్వర్యం చేసారు

-మొదటిపేజీ తరువాయి

కార్మికులను రెచ్చగొట్టి గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని గవర్నర్ ఇంటి ముందు ధర్నా చేపించిన మాట్లాడుతున్నారు. కార్మిక సంస్థలను రద్దు చేసి వీళ్ళు యూనియన్ల గురించి మాట్లాడుతున్నారు. మీకు ఏం హక్కు ఉంది..రద్దు చేసిన మీరు పునరుద్ధరణ గురించి మాట్లాడే హక్కు ఉందా. కార్మికులకు ముందు క్షమాపణ చెప్పి అడగండి. ఆర్టీసి అధ్యక్షుడు గా మీరు,మీ కుటుంబ సభ్యులు ఉండి 50 రోజులు సమ్మె చేస్తూ కార్మికులు చనిపోయిన పట్టించుకోని ఇప్పుడు మాట్లాడతారా. 10 సంవత్సరాల్లో ఒక్క బస్సు అయినా కొన్నారా.? మా ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నేతృత్వంలో కొత్త బస్సులు కొన్నది. 2013 నుండి పెండింగ్ లో ఉన్న 280 కోట్ల బాండ్ల బకాయిలు 80 కోట్లు చెల్లించాం. ఆన్లైన్ లో యాజమాన్యం ఇతర అవసరాల రీత్యా కడుతుందని అన్నారు.

మా ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మికులకు సంబంధించిన పిఎఫ్, సీసీఎస్ నిధులు వాడుకోలేదు. 4 వేల కోట్ల కార్మికుల పైసలు మీ ప్రభుత్వం వాడుకుంది. ఆర్టీసి 7 వేల కోట్లతో మాకు అప్పగించారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద నెలకు 300 కోట్లు కేటాయిస్తుంది. ఇప్పటికే 70 కోట్ల మంది మహిళలకు ఉచితంగా ఆర్టీసి లో ప్రయాణం చేశారు. 2400 కోట్ల రూపాయల మేర ప్రయాణం చేస్తే 2000 కోట్లు



ప్రభుత్వం మహ లక్ష్మి ద్వారా ఆర్టీసి చెల్లించిందని అన్నారు. చనిపోయిన ఆర్టీసి కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా వారి పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చాం. ఆర్టీసి తార్నాక హాస్పిటల్ లో సిటీ స్కాన్, ఎమ్మారై, అధునాతన సౌకర్యాలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నాం. 45 లక్షల మంది ప్రయాణం చేసే సంస్థ నిత్యం 56 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 3035 ఉద్యోగాలకు నియామకాలు చేస్తున్నాం. ఆర్టీసి లో ఉన్న డ్రైవర్లకు కండక్టర్లకు మా ప్రభుత్వం తరుపున అభినందనలు తెలుపుతున్న. ఓవర్ లోడ్ అయిన మాట వాస్తవమే పని భారం పెరిగిన 8 గంటల తరువాత కూడా పని చేసే వారికి పెమెంట్ చేస్తున్నాం. 95 శాతం అక్యుపెన్సి పెరిగింది. నష్టాల ఉన్న ఆర్టీసి ఈ 3 నెలల్లో ఆపరేషనల్ లాస్ లేకుండా ఓవర్ కం ద్వారా బయట పడుతున్నాం. ఆర్టీసి ఉంటాదో ఉండదో అనే పరిస్థితి నుండి ఆర్టీసి ముందుకు తీసుకెళ్ళం. మీ బంధువు అయినా ఈడి నీ ఎండీ చేశారు. 50 రోజులు సమ్మె చేసిన పట్టించుకోలేదు. 50 వేల ఆర్టీసి కార్మికుల కుటుంబాలు వ్యతిరేకిస్తున్నాయి..మనం గెలవలేమని విలీనం అనే అంశన్ని ఎన్నికల ముందు తెచ్చారు. అయినా వాళ్ళు ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం పీఆర్సీ ఇచ్చాం. 35 కోట్ల అదనపు భారం వుంది.

2013 నుండి ఉన్న 280 కోట్ల బకాయిల్లో 80 కోట్లు విడుదల చేసింది. మిగిలినవి కూడా త్వరలోనే విడుదల చేస్తాం. ఆర్టీసి కార్మికుల పై మీకు చిత్తశుద్ధి ఉంటే 10 సంవత్సరాల్లో ఆర్టీసీని ఎందుకు చంపే ప్రయత్నం చేశారు. ఆర్టీసి ఆస్తులను వాళ్ల పార్టీ నాయకులకు అప్పనంగా తక్కువ ధరలకు అప్పగించారు. మా ప్రభుత్వానికి ఆర్టీసి కార్మికుల సంక్షేమం ప్రజా రవాణా సౌకర్యం మా బాధ్యత. కార్మికులకు సంబంధించి భవిష్యత్ లో అన్ని చర్యలు తీసుకుంటాం. ఆర్టీసి కార్మికులకు సంబంధించి మాట్లాడే నైతిక అర్హత బి ఆర్ఎస్ నేతలకు లేదు. బడ్జెట్ లో 1500 కోట్లు పెట్టి 400 కోట్లు కూడా కేటాయించకపోయేది. ఆర్టీసి ఉద్యోగుల అంశం పరిశీలన లో ఉందని అన్నారు.

# తెలంగాణ ప్రగతిపై తీవ్ర ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ కారిడార్ పునరుద్ధరణ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు పీఎంకేఎస్వైలో అనుమతి ఇవ్వాలని, ఎన్టీపీసీ ద్వారా 4 వేల మెగావాట్ల ప్రాజెక్టుకు సంబంధించి మిగిలిన 2,400 మెగావాట్లు నిర్మించాలని, గిరిజన యూనివర్సిటీని పూర్తిస్థాయిలో ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు.

**శాసన సభ తీర్మానం పూర్తి పాఠం ఇదే...**

'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం భారతదేశం అన్ని రాష్ట్రాల సమాఖ్య. అన్ని రాష్ట్రాల సమీకృత సమ్మిళిత అభివృద్ధి అనేది కేంద్ర ప్రభుత్వం బాధ్యత. ఈ ఫెడరల్ స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇదే ధోరణిని కొనసాగించింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల సుస్థిర అభివృద్ధి కోసం కేంద్రం అవసరమైన, అన్ని చర్యలు చేపట్టాలి. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయడంలో కేంద్రం విఫలమైంది. పార్లమెంట్‌లో చేసిన విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం తెలంగాణ ప్రగతిపై తీవ్రమైన ప్రభావం చూపింది. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు పలు



దఫాలుగా ప్రధానమంత్రి, కేంద్రమంత్రులను కలిసి వివిధ విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరడంతో పాటు చట్ట ప్రకారం రావాల్సిన నిధులు, అపరిష్కృతంగా ఉన్న అంశాలపై అనేకసార్లు అభ్యర్థనలను అందించారు. కానీ కేంద్ర ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా బడ్జెట్‌లో తెలంగాణపై పూర్తిగా వివక్ష చూపింది. అందుకే తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రం అనుసరించిన తీరుపై ఈ సభ తీవ్ర అసంతృప్తిని, నిరసనను తెలియజేస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ చర్చల్లోనే కేంద్ర బడ్జెట్‌కు సవరణలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి' అని శాసన సభ తీర్మానం చేసింది.

**తెలంగాణపై కేంద్రం వివక్ష..**

'నీతి ఆయోగ్'ను బహిష్కరిస్తున్నాం

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ హక్కులకు భంగం కలిగించింది

నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం చేసింది

కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన సుదీర్ఘ ప్రసంగంలో కనీసం తెలంగాణ ఊసెత్తలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ పట్ల కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఇవాళ ఆసెంబ్లీలో తీర్మానం చేశారు. 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై పెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

అంతేగాక రాష్ట్రంపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఈ నెల 27 జరగనున్న నీతి ఆయోగ్ సమావేశాన్ని కూడా బహిష్కరించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ హక్కులకు భంగం కలిగించిందని, నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా ఈ నెల 27న ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం జరగనుంది.

# తెలంగాణకు నిజంగా అన్యాయమే జరిగిందా...

**ఇండస్ట్రియల్ కారిడార్ 210 కిలోమీటర్లు**

**వెనుకబడిన జిల్లాలకు సాయం**

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ఎన్నికల కారణంగా ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఇప్పుడు పూర్తి స్థాయి పద్దును నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారు. సహజంగానే బడ్జెట్ ప్రకటన తర్వాత తమకు అన్యాయం జరిగిందని రాష్ట్రాలు గళమెత్తుతూ ఉంటాయి. కేటాయింపులు చేయలేదని విమర్శలు చేస్తూ ఉంటాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఎలాంటి విమర్శలు రావు కానీ.. ఇతర పార్టీలు అధికారంలో ఉన్న చోట మాత్రం తప్పనిసరిగా ఇలాంటి విమర్శలు వస్తాయి. ఈ సారి ఏపీకి కొన్ని నిధులు ప్రత్యేకంగా ప్రకటించడం వల్ల.. ఆ రాష్ట్రం నుంచి పెద్దగా విమర్శలు లేవు. కానీ తెలంగాణ నుంచి సెగలు వస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడి బీజేపీపై విమర్శలు గుప్పిస్తున్నాయి. తెలంగాణకు జీరో అంటూ చేస్తున్న ప్రచారం.. ఏమీ ఇవ్వలేదంటూ చేస్తున్న ఆరోపణలు సాంకేతికంగా పూర్తి స్థాయిలో అవాస్తవం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ పూర్తిగా దేశం కోసం. అంటే అన్ని అన్ని రాష్ట్రాలకూ కేటాయించే నిధుల సమాహారమే కేంద్ర బడ్జెట్. రాష్ట్రాలను రాష్ట్రాలను రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలిస్తాయి. అన్ని రాష్ట్రాలను సమైక్యంగా కేంద్రం పరిపాలిస్తుంది. కేంద్రానికి వచ్చే పన్నుల ఆదాయాన్ని రాజ్యాంగ పరంగా తనకు ఉన్న వెసులుబాటును బట్టి రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది. మిగిలిన వాటితో వివిధ రాష్ట్రాల్లో దేశానికి ఉపయోగపడే ప్రాజెక్టులు చేపడుతుంది. ఆ కోణంలో తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు వస్తాయి. అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లే పన్నుల్లో వాటాలతో పాటు .. గ్రాంట్లు, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద నిధులు వస్తాయి. తెలంగాణకు ఏ విషయంలోనూ లోటు ఉండదు నిబంధనల ప్రకారం రావాల్సినవన్నీ వస్తాయి. కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు ప్రకటించారు. ఈ ప్రాజెక్టుల్లో తెలంగాణకూ మేలు జరగనుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా తెలంగాణలోని 210 కి.మీల భాగం ఉంది. పాలమూరు జిల్లా పరిధి ఎక్కువగా ఉంది. ఈ కారిడార్ కింద కేంద్రం కేటాయించే నిధులు ఎక్కువగా తెలంగాణకు వస్తాయి. తెలంగాణలో రైల్వే, రోడ్ల నిర్మాణాలతోపాటు ఇతర రంగాల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యపరంగానే నిధులు కేటాయించారు. వెనుకబడిన 150 జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించనుంది. ఇందులో తెలంగాణకు చెందిన జిల్లాలు కూడా ఉం?యి. నాటి సీఎం కేసీఆర్ అయినా.. నేటి సీఎం రేవంత్ రెడ్డి




అయినా కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ప్రత్యేకసాయం కోరుతూ వినతి పత్రాలు ఇచ్చారు. సాధారణంగా చట్టం ప్రకారం వచ్చేవి.. కేంద్ర ప్రాయోజిత పథకాల గురించి ప్రత్యేకంగా అడగాల్సిన పని లేదు. తెలంగాణకు ప్రత్యేకమైన నిధుల కోసమే అడుగుతూ వస్తున్నారు. అయితే అలా అడిగిన వాటికి సరైన ప్రతిపాదనలు పెట్టలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇటీవల రేవంత్ ఢిల్లీ పర్యనటలో మూసి ఆధునీకీకరణ ప్రాజెక్టుకు నిధులు అందించాలని కోరారు. కానీ ఆ ప్రాజెక్టు డీపీఆర్ కూడా ఇంత వరకూ రెడీ కాలేదు. కేంద్ర దగ్గరకు సరైన ఫార్మాట్‌లో ప్రతిపాదనలు రాకుండా నిధులు కేటాయించడం అసాధ్యం. అలాగే విబజన చట్టంలోని అంశాల విషయంలోనూ గతంలోనే క్లారిటీ ఇచ్చారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీకి బదులుగా ఓవర్ హాలింగ్ యూనిట్ ను పెట్టారు. ఇక పాలమూరు - రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో దేనికో ఓ దానికి జాతీయ హోదా ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. కానీ వాటి డీపీఆర్‌లు ఇంత వరకూ సమర్పించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ములుగు గిరిజన యూనివర్శిటీ నిర్మాణం పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే చేపడుతుంది. ప్రత్యేకంగా యూనివర్శిటీకి కేటాయించకపోయినా ఆయా శాఖల బడ్జెట్ నుంచి సర్దుబాటు చేసే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో అనేక విద్యా సంస్థలకు పెద్దగా నిధులు బడ్జెట్‌లో కేటాయించక పోయినప్పటికీ నిర్మాణాలు పూర్తయిపోయాయి. ఏపీ రాజధానికి పదిహేను వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడంతో మరి తెలంగాణకు ఏంటి అన్న చర్చ ప్రారంభయింది. ఏపీ రాజధానికి అప్పు ఇస్తారో.. గ్రాంట్ గా ఇస్తారో స్పష్టత లేదు. అయితే అలా తెలంగాణకు ప్రత్యేకంగా ఏమీ ప్రకటించలేదు. ఐఐఎం అడిగినా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు కేంద్రం.. కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి... తెలంగాణకు ఇవ్వాల్సిన అవసర ఏముందని అనుకునే అవకాశం ఉండదని.. అన్ని రాష్ట్రాలకు న్యాయం చేయడమే కేంద్రం ఉద్దేశమని అంటున్నారు. మొత్తంగా బడ్జెట్‌పై జరుగుతున్న చర్చల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందనేది పాక్షికమైన వాస్తవం మాత్రమే. కేంద్ర బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాలకు కేటాయింపులు ఉంటాయి. అయితే.. కొన్ని రాష్ట్రాలకు మాత్రం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఈ సారి ఏపీ, బీహార్‌లకు మాత్రమే ఆ కేటాయింపులు ఉన్నాయి. మరే రాష్ట్రానికీ లేవు. అందుకే మిగతా రాష్ట్రాలన్నీ తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్నాయి. కానీ ఆయా రాష్ట్రాల్లో ప్రాజెక్టులకు వేల కోట్లు ప్రకటించినప్పుడు మిగిలిన రాష్ట్రాలు కూడా అలాగే ఫీల్ అయ్యాయి. కర్ణాటకలో మెట్రోకు ఇరవై వేల కోట్లు.. గజరారత్, కేరళ, తమిళనాడు ఇలా పలు రాష్ట్రాలకు గతంలో నిధులు ప్రకటించారు. అప్పుడీ రాష్ట్రాలు కూడా ఇలాగే ఫీల్ అయ్యాయి.

## నీలా నేను బానిసను కాదు



-మొదటిపేజీ తరువాయి

బానిసను కాదని.. వ్యక్తుల కోసం తాను రాజకీయం చేయడం లేదన్నారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతానికి మాత్రమే తాను బానిసనని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్‌లా తాను సోనియాగాంధీ బానిసను కాదని.. చివరి వరకు బీజేపీ జెండానే పట్టుకుంటానని తెలిపారు.

**అది మీ నినాదమే..**

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్.. కుర్చీ బచావో బడ్జెట్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి స్పందించారు. కుర్చీ బచావో అనేది కాంగ్రెస్ నైజమని.. కుర్చీని కాపాడుకోవడం కోసం రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రేవంత్ తనకు సుద్దులు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి ఎన్నో విధాలా సాయం చేస్తోందని.. భవిష్యత్తులోనూ సాయం కొనసాగుతుందన్నారు. కనీస అవగాహన లేకుండా బడ్జెట్‌లో తెలంగాణకు ఏమి లేదంటే కేంద్రప్రభుత్వాన్ని తిట్టడం సరికాదన్నారు. కేంద్రాన్ని తిట్టడానికి అసెంబ్లీని కేంద్రంగా చేసుకున్నారని ఆరోపించారు.

**ధర్నా చేస్తారా..**

బడ్జెట్‌కు వ్యతిరేకంగా ధర్నా చేస్తామని చెప్పడానికి రేవంత్‌కు నోరు ఎలా వచ్చిందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఢిల్లీకి రాగానే చెక్కులు రాసిస్తారా అన్నారు. దీక్ష చేసినంత మాత్రాన తెలంగాణకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. తెలంగాణలో సైనిక్ స్కూల్ రాకపోవడానికి కారణం ఎవరో రేవంత్ రెడ్డినే చెప్పాలన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి అడుగుతున్నారని.. అక్కడ ఐరన్ ఓర్ సరిగ్గాలేదన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎందుకు పెట్టలేదో కేసీఆర్‌ను ఎప్పుడైనా అడిగారా అంటూ ప్రశ్నించారు. ప్రధాని మోదీ భూముల వ్యాపారం చేయడం లేదని కిషన్ రెడ్డి తెలిపారు.

**రేవంత్ ఏమన్నారంటే..**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని.. రాష్ట్రం నుంచి 8మంది ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు తెలంగాణ నుంచి ఉన్నా ఎలాంటి ఉపయోగం లేదన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగినందుకు తక్షణమే ఇద్దరు కేంద్రమంత్రులు తమ పదవులకు రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రేవంత్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## పిడిఎస్యూ అసెంబ్లీ ముట్టడి..అరెస్టు

**హైదరాబాద్ :** చలో అసెంబ్లీకి పిడిఎస్యు పిలుపునిచ్చింది. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలి. విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టి పెట్టాలని అసెంబ్లీ ఎదుట ధర్నాకు పిలుపునిచ్చింది . పోలీసులు రిని అడ్డుకొని ఎక్కడికి అక్కడ అరెస్టులు చేశారు. బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి. యూనివర్సిటీలలో రెగ్యులర్ విసీ లను నియమించాలి. నీట్ బాధితులకు న్యాయం చేయాలి నీట్ పరీక్షల నిర్వహణ రాష్ట్రానికి ఇచ్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్నటువంటి బోధన బోధనేతర పోస్టింగ్లు అన్నిటిని కూడా పూర్తి చేయాలి. యూనివర్సిటీలలో సదుపాయాల నిమిత్తం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ధర్నాకు దిగారు. వారిని పోలీసులు అడ్డుకొని అక్కడికక్కడ అరెస్టులు చేసి తరలించారు.

## నిప్పుల్లో నిజాలు...

**తిరుపతి :** మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో చెలరేగిన మంటలు? రాష్ట్ర రాజకీయాలను వేడెక్కించాయి. ఓ వైపు అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు పూనుకున్న ప్రభుత్వం? శ్వేతాస్త్రాలు సంధించేందుకు సిద్ధమవుతుండగా, మదనపల్లెలో కీలక ఫైళ్లు కాలిపోయాయనే సమాచారం ప్రభుత్వాన్ని అలెర్ట్ చేసింది. పుంగనూరు నియోజకవర్గానికి చెందిన 980 ఎకరాల అనాధీన భూములు పట్టా భూములుగా మారిన వ్యవహారంపై దర్యాప్తు జరుగుతుండగా, ఈ అగ్ని ప్రమాదం జరగడంతో ప్రభుత్వానికి షాకిచ్చినట్లైందంటున్నారు. అధికారంలోకి వచ్చి 40 రోజుల తర్వాత కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలాంటి ఘటనలు జరగడం?. అదీ సీఎం చంద్రబాబు సొంత జిల్లాలోనే అవ్వడంతో ప్రభుత్వం ఆగమేఘాలపై ఉన్నతాధికారులను పంపాల్సి వచ్చింది.మదనపల్లె సబ్ కలెక్టర్‌గా కొత్తగా నియమితులైన అధికారి మేఘ స్వరూప్ బాధ్యతలు తీసుకోడానికి కొన్ని గంటల ముందు? మంటలు చెలరేగడమే సందేహాలకు తావిస్తోంది. సెలవు రోజున? ఓ ప్రభుత్వ ఉద్యోగి అర్ధరాత్రి వరకు కార్యాలయంలో ఉండటం? అతడు వెళ్లిన కొద్ది సేపటికి కార్యాలయం బుగ్గి పాలవడం?. అందునా అతుడు వైసీపీ కీలక నేతకు పట్టున ప్రాంతానికి చెందిన వాడు కావడంతో ఎన్నెన్నో అనుమానాలకు తావిస్తోంది?. ఈ ప్రమాదం ఒక్కటే కాదు గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో ప్రభుత్వ ఫైళ్ల దహనమవుతూనే ఉన్నాయి. ఈ చర్యల వెనుక ఏమైనా కుట్ర ఉందా? అనే కోణంలో ప్రభుత్వం ఆరా తీస్తోంది.ఇప్పుడు మదనపల్లె? కొద్దిరోజుల ముందు విజయవాడలోని కాలుష్యనియంత్రణ మండలి ఫైళ్లు? అంతకు కొద్దిరోజుల క్రితం నీటిపారుదలశాఖ ప్రధాన కార్యాలయంలో ఫైళ్లు కాలిపోయాయి. ఇక ఎన్నికల ఫలితాలకు ముందు తాడేపల్లిలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫైళ్లు కాల్చివేశారు.అమరావతి ఔటర్, ఇన్నర్‌రింగ్ కేసులో హెరిటేజ్ నుంచి స్వాధీనం చేసుకున్న ఫైళ్లు గుట్టుగా కాల్చివేయడం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఇక ఇప్పుడు మదనపల్లెలో కూడా విలువైన భూములను ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు చెందిన వైసీపీ కీలక నేత దక్కించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో పలువురు ఐఏఎస్ అధికారుల పాత్రపైనా ప్రభుత్వం విచారణ జరుపుతోంది. ఇలాంటి సమయంలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరగడమే అనేక అనుమానాలకు దారితీస్తోంది.మదనపల్లె వ్యవహారంలో అనుమానాలు ఎదుర్కొంటున్న నేత గత ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించారు. రాయలసీమలో ఆయన సమాంతర ప్రభుత్వాన్ని నడిపినట్లు విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆ నేత కుటుంబ సభ్యులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ప్రభుత్వానికి వరుసగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలోనే ఆయనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన ఫైళ్లే కాలిపోతున్నాయని ప్రభుత్వ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. దీంతో ప్రమాదాలపై అనుమానాలు ఎక్కువవుతున్నాయి. ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగుతున్నాయా? పథకం ప్రకారం నిప్పు రాజేస్తున్నారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.ఒక్క మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో చెలరేగిన అగ్ని కీలలే కాదు? గతంలో విజయవాడలో కాలుష్య నియంత్రణ మండలి ఫైళ్లు కాల్చివేత కూడా అనేక సందేహాలకు దారితీసింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన సీఐడీ పలువురు పాత్రధారులను అరెస్టు చేసింది. సూత్రధారుల కోసం కూపీ లాగుతోంది?. ఇదే క్రమంలో మరో ప్రభుత్వ కార్యాలయంలో మంటల చలరేగడమే ప్రభుత్వానికి చాలెంజింగ్‌గా మారింది.రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో అగ్ని ప్రమాదాలు? ఫైళ్లు కాల్చివేత ఓవైపు కొనసాగుతుండగా, ఇదే సమయంలో కొన్ని కీలక ఫైళ్లు అదృశ్యమయ్యాయనే సమాచారం ప్రభుత్వం సేకరించిందని తెలుస్తోంది. ఇప్పటికే చాలా ఫైళ్లు మాయం చేశారని, కంప్యూటర్లలో ఉన్న సమాచారాన్ని డిలీట్ చేశారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సాంకేతిక నిపుణుల సహకారంతో డిలీట్ చేసిన ఫైళ్లు రికవరీ చేస్తుండటం వల్ల? ఏకంగా కీలక సమాచారం ఉన్న కాగితాలను కాల్చేయాలనే నిర్ణయానికి వచ్చారని అధికార పార్టీ ఆరోపిస్తోంది.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



# తెలంగాణ పై వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వం

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జులై 24:** మెట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మున్సిపల్ చైర్మన్ రానవేని సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం తెలంగాణ పేరు ప్రస్తావన చేయకపోవడం చాలా బాధాకరమని బిజెపి ఎంపీలు కాంగ్రెస్ ఎంపీలు సమానంగా గెలిచి కూడా తెలంగాణ కు బడ్జెట్ కేటాయింపుల పరంగా ఏమాత్రం లబ్ధి చేయలేక పోయారని బిఆర్ఎస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని బిజెపి ఎంపీలు 8 మంది ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా నిధులు తేలేకపోయారని కాంగ్రెస్ ఎనిమిది మంది ఎంపీలు ఉన్నా నిధుల కోసం పోరాడ లేకపోయారని ఇది కాంగ్రెస్ పార్టీ వైఫల్యమని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఇరు పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి నిధులు తేవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి కౌన్సిలర్ లు ఓజ్జల బుచ్చిరెడ్డి అంగడి పురుషోత్తం న్యాయవాదులు ఆకుల ప్రవీణ్ ఓజల శ్రీనివాస్ ప్రణయ్ గౌడ్ గడ్డం రాజారెడ్డి భరత్ తేజ శ్యామ్ నీరెడ్డి రమణ శేఖర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జులై 24:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శనాల అంజయ్య పూలపల్లి జనార్దన్ రెడ్డి చిప్పలపల్లి మహేందర్ నాథ్ శ్రీరాముల అయోధ్య పొన్నాల వెంకటేశ్వర్లు నాగుల పల్లి దేవగిరి మాదాను ఆంథోని గజ్జెల్లి రవి గూడెపు పరమేష్ తాళ్లపల్లి కృష్ణ గూడెపు నరేష్ బాలెంల అరవింద్ మందుల కిరణ్ ఇటికాల కుమార్ దాసరి బాలరాజు ఎల్లంల వీరస్వామి వడ్డే యాదగిరి పయ్యావుల మహేష్ బాలెంల సోమయ్య నిర్మల వెంకటేష్ కనకయ్య సామేలు చింటు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ను సన్మానించిన లెక్చరర్స్ కాలనీ వాసులు

**- బోడుప్పల్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్ష**

**- కాలనీ సమస్యలు విన్నవించిన అసోసియేషన్ సభ్యులు**

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 25:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ను లెక్చరర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గత నాలుగేళ్లలో బోడుప్పల్ అభివృద్ధిలో వెనుకబడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సారథ్యంలో ప్రత్యేక నిధులతో బోడుప్పల్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని కాలనీవాసులు ఆకాంక్షించారు. అనంతరం కాలనీలో అనుకున్న పలు సమస్యలను డిప్యూటీ మేయర్ కు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన



డిప్యూటీ మేయర్ కాలనీలో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాస శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగ్ రావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జులై 24:** మెట్ పల్లి పట్టణంలోని గ్రామ దేవత మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి అమ్మవారి దయవల్ల కోరుట్ల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు అధికంగా కురిసి పాడి పంటలు అధిక దిగుబడిని ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం కౌన్సిలర్ మర్రి సహదేవ్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రాంప్రసాద్ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ పిప్పర రాజేష్ తెడ్డు ఆనంద్ సురక్ష వెంకటేష్ బత్తుల భరత్ బుర్ర మహేందర్ గౌడ్ భూమేష్ తదితరులు పాల్గొన్నారు

## మేయర్ అజయ్ యాదవ్ ను సన్మానించిన అశోక్ నగర్ కాలనీ వాసులు




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 25:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ను ఆరో డివిజన్ అశోక్ నగర్ కాలనీవాసులు కాలని ప్రెసిడెంట్ బుచ్చి దాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ మీరు ఆరో డివిజన్ లో నన్ను గెలిపించినందుకు మేయర్ గా మీ ముందుకు రావడం జరిగిందని ఈ గెలుపు వల్లనే మేయర్ పదవి నాకు వచ్చిందని అందుకు ఆరవ డివిజన్ ప్రజలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ కు అశోక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ బుచ్చిదాస్ గౌడ్ కాలనీవాసుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పట్టుకున్న మెట్ పల్లి పోలీసులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జులై 24:** మెట్ పల్లి ఇబ్రహీంపట్నం గ్రామాల్లో తాళం వేసి ఉన్న పలు ఇండ్లలో దొంగతనాల పాల్పడ్డ ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలో బుధవారం ఎస్ఐ చిరంజీవి వాహనాల తనిఖీ చేస్తుండగా మెట్ పల్లి పట్టణానికి చెందిన శ్రీ రామ్ శివ సాగర్ కట్ట మల్లేష్ అనే ఇద్దరు వ్యక్తులను పాత బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు నిందితుల వద్ద నుండి 4 లక్షల రూపాయలు విలువైన వెండి బంగారం టీవీఎస్ స్కూటీ వాహనం సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు సి ఐ నిరంజన్ రెడ్డితెలిపారు . ఇట్టి దొంగల సమాచారం చాకచక్యంగా సేకరించిన సిఐ నిరంజన్ రెడ్డి ఎస్ఐ చిరంజీవిని పిసీలు కిరణ్ సంతోష్ లను ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డి తో



పాటు ఎస్ఐ చిరంజీవి సిబ్బంది పాల్గొన్నారు

## మహాలక్ష్మి అమ్మవారికి గుల్లెండ్లతో బోనాలు సమర్పించిన గంగపుత్రులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జులై 24:** మెట్ పల్లి పట్టణ గంగ పుత్రులు మహాలక్ష్మి అమ్మవారికి గుల్లెండ్లతో ఊరేగింపు గా మహా లక్ష్మీ అమ్మవారికి ఆషాడం మాస బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతి సంవత్సరం మహాలక్ష్మి అమ్మవారికి గొల్లెండ్లతో ఊరేగింపుగా వెళ్లి బోనంతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య పరిశ్రమ అధ్యక్షులు పర్రె శంకర్ గంగ పుత్ర సంఘల అధ్యక్షులు ఆర్మూరు నరేందర్ పారిపెల్లి కిషన్ పారిపెల్లి శంకర్ వాల్గోట్ సాయిలు మర్రి పోచయ్య మానుకాల చిన్నయ్య పారి పెల్లి రమేష్ ఆర్మూర్ రంజిత్ గంగారం శివ రాజు మానుకాల పోచయ్య దుబ్బ రాజయ్య ఆర్మూర్ పోచయ్య గంగపుత్ర కులబాంధవుల పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 25:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్ మధుసూధన్ రెడ్డి దొంతిరి హరి శంకర్ రెడ్డి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి ఏనుగు మనోరంజన్ రెడ్డి జావీద్ ఖాన్ మహిళా అధ్యక్షురాలు నిర్మల యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు పింగళి జోగి రెడ్డి మల్లం వెంకటేష్ గౌడ్ శ్రీనివాస్ కిరణ్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

**సేవా లాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గూగులోత్ బద్రు నాయక్**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 24:** ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామ పంచాయితీల్లో అధికారులు ప్రత్యేక చర్యలు పై దృష్టి సారించాలి విష జ్వరాలు బారిన పడకుండా దోమ తెరలు పంపిణీ దోమల ను నివారించే స్ప్రే మందులు ఫాగింగ్ చేయించాలని అవగాహన సదస్సులు నిర్వహించాలి చెత్తాచెదారం పిచ్చి మొక్కలు డ్రైనేజ్ పరిశుభ్రం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో రాత్రి సమయంలో లైట్లు వెలుగుని పరిస్థితి చిన్నిచిన్న చిరుజల్లులకు గంటలు గంటలు కరెంట్ తీస్తున్నారు ఈ వర్షాకాలంలో పాములు విషపు పురుగులు వలన ప్రమాదాలు కూడా సంభవిస్తాయి కావున పాల్వంచ కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కే టి పి ఎస్ ఎఫెక్టెడ్ బాధిత గ్రామ పంచాయతీలకు ఇప్పటికే డెంగ్యూ చికెన్ గున్యా టైఫాయిడ్ అనేక వ్యాధులు వ్యాప్తి చెంది ఉన్నాయి కావున మెడికల్ క్యాంపులు నిర్వహించి మెరుగైన వైద్యం చేయించాలని కోరారు



## రజకుల కుల దైవమైన మడేలేశ్వర స్వామి బోనాలు



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జూలై 24 :** జమ్మికుంట రజక సంఘం మడేలేశ్వర స్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. రజకులు పెద్దలు ఆడ పడుచులు పిల్లలు ఆనందంగా కుల దైవమైన మడేలేశ్వర స్వామి బోనాలు సమర్పించారు. ఆయురారోగ్యాలతో పిల్లా పాపలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం చేసుకునే మడలేశ్వర స్వామి బోనాలు రజకులందరూ కలిసి చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి జమ్మికుంట రజక సంఘం అధ్యక్షుడు వరంగంటి సదానందం వైస్ ప్రెసిడెంట్ రాచమల్ల రవి ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి రాము పసునూటి మల్లికార్జున్ కార్యదర్శులు పూసాల శ్రీనివాస్ ముప్పు రాయబోస్ చానగొండ శ్రీనివాస్ రావుల రాజేందర్ రావుల మొగిలి పూరి సారయ్య బూరుపెల్లి భద్రయ్య కైలాస గుడి భద్రయ్య కొలుగూరి కుమార్ రజక కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com